జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 31 ఆగస్టు 2025 పేజీలు : 14

2 లో..



బాబాను దర్శించి... చండీ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

## తొలిసారి శాసన మండలిలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 30, (ప్రజాజ్యోతి) : నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా శనివారం శాసనమండలిలో అడుగు పెట్టారు. మొదటి రోజు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో సభ్యులంతా ఆయన కు నివాళులర్పించారు.

## విద్యార్థులకు నాణ్యమైన
# విద్య అందించాలి

కిచెన్ లోని వంట సామాగ్రిని పరిశీలిస్తున్న హనుమంతరావు

విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్



2 లో..

## కృష్ణా తీరంలో నిమజ్జనాలకు బ్రేక్

**చింతలపాలెం ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):**

కృష్ణానది వరద ఉధృతి కారణంగా చింతలపాలెం మండలంలో గణేష్ నిమజ్జనం కోసం ఎటువంటి నిమజ్జనం పాయింట్లు ఏర్పాటు చేయలేదని చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుగ్గమాదారం నిమజ్జనం పాయింట్‌ను కూడా మూసివేసినట్లు వెల్లడించారు. భక్తులు వినాయక నిమజ్జనం కోసం బుగ్గమాదారం వైపు రాకూడదని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితులను గమనించి భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు.



## పదవీవిరమణ పొందిన పోలీసు
# అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ ఆగస్టు 30(ప్రజా జ్యోతి)**

జిల్లా పోలీసు శాఖలో దాదాపు 37 సంవత్సరాల పాటు పని చేస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్ఐ యం.డి జాఫర్, హెడ్ కానిస్టేబుల్ ఎస్.బక్కయ్యలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీ యొక్క సేవలు, అనుభవాలు పోలీస్ శాఖకు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి...మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎన్నికలపై
# ప్రభుత్వం ముందుకే...!



వార్త 2లో

గుండెపోటుతో మరణించిన పోలీసు కుటుంబానికి చేయూత చెక్కు అందజేత

# బాబా ను దర్శించి... చండీ హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, ఆగస్టు 30,(ప్రజాజ్యోతి):

మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేటలో గణేష్ నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా నిర్వహించిన చండీ హెూమంలో పాల్గొన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ). అనంతరం షిర్డీ సాయిబాబా మందిరంలో సాయిబాబా ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజారుడు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. నవరాత్రుల శోభతో అంతట ఆధ్యాత్మికత వెల్లి విరుస్తుందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని బిఎల్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, గోవర్ధన చారి, 25వ వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

ఉపాధ్యాయులను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కిచెన్ లోని వంట సామాగ్రిని పరిశీలిస్తున్న హనుమంతరావు

విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్

ఆలేరు, ఆగష్టు30 (ప్రజాజ్యోతి):



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని బాలికల ఎస్సీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని ఆకస్మికంగా సందర్శించిన ఆయన విద్యార్థులతో కలిసి ప్రార్థనలో



పాల్గొన్నారు. ఆ తర్వాత స్కూల్ కార్యకలాపాలు, సిబ్బంది హాజరు, బోధన విధానాలపై ప్రిన్సిపల్‌ను ప్రశ్నించారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా హాజరై బోధన జరపాలని సూచించారు.
మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేస్తున్నారా కుక్ ను ప్రశ్నించారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, సౌకర్యాలు అందించడంలో ఎటువంటి లోటు ఉండరాదని అన్నారు. అనంతరం కిచెన్‌ను ప్రత్యక్షంగా పరిశీలించారు. వండే ఆహార పదార్థాలు, పప్పులు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేసి, పప్పుల నాణ్యత తక్కువగా ఉందని వెంటనే మార్చాలని ఆదేశించారు. తాజా కూరగాయలు మాత్రమే వాడాలని, నాణ్యత లేని కూరగాయలు వాడరాదని సూచించారు.తనిఖీ సమయంలో కిచెన్ షెడ్ వద్ద డ్రైనేజ్ సక్రమంగా లేదని, ప్రహరీ గోడ కూలిపోయిందని గమనించిన కలెక్టర్, పంచాయతీరాజ్ ఈఈకి ఫోన్ చేసి తక్షణం మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. స్కూల్ ప్రాంగణంలో గడ్డి మొక్కలు తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులతో మమేకమై, వారి లక్ష్యాలు ఏమిటో అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు సాధించవచ్చని ప్రోత్సహించారు. మీకు ఏవైనా సమస్యలు ఉంటే కలెక్టర్‌గా నేను ఎప్పుడూ మీకు అండగా ఉంటాను. మంచి చదువుతో మీ తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి అని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటమ్మ, సివిల్ సప్లై అధికారి రోజారాణి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం ముందుకే...!

గతంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేతకు ఆర్డినెన్స్
అసెంబ్లీలో మళ్లీ 42 శాతం బీసీ బిల్లుకు నిర్ణయం
కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ లోనే పంచాయతీ ఎన్నికలు
సంస్థాన్ నారాయణపురం,

ఆగస్టు 30, (ప్రజాజ్యోతి) : రాష్ట్రంపై ప్రకృతి ప్రకోపం ఉన్న కోర్టు ఆదేశాలను అమలు చేయాలని పట్టుదల, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకే వెళుతున్నది. బీసీల రిజర్వేషన్లపై మల్లగుల్లాలు పడుతూ వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికే మొగ్గు చూపిస్తుంది. హైకోర్టు ఆదేశాల మేరకు మరో నెల మాత్రమే ఎన్నికల నిర్వహణకు గడువు మిగిలింది. ఒకవైపు కోర్టు ఆదేశాలు మరోవైపు రిజర్వేషన్ల పరిమితి తో చిక్కుల్లో పడిన ప్రభుత్వం చట్ట సవరణ చేసి రిజర్వేషన్లు అమలు చేయాలనే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నది. శనివారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో గతంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చారు. వెంటనే 2018, 2019 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ చేస్తూ 42 శాతం బీసీలకు రిజర్వేషన్లను అమలు చేయడానికి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టనున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టకుంటే బీసీలు తిరుగుబాటు చేస్తారని ఇప్పటికే బీసీ సంఘాలు హెచ్చరిస్తూ వస్తున్నాయి. దీనితో భయపడుతూ వచ్చిన ప్రభుత్వం ఎట్టకేలకు రిజర్వేషన్ల అమలుకే మొగ్గు చూపిస్తూ ముందుకు కదులుతున్నది. ప్రకృతి విలయతాండవం తో ప్రజలు అల్లాడుతున్నా ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకే ముందుకు కదులుడుతుండడం విశేషంగా మారిందనే చెప్పుకోవచ్చు. మరి ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో వేచి చూడాల్సిన సమయం ముందున్నది.

### రాజకీయ పార్టీలతో సమీక్ష

ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నాడు సంస్థాన్ నారాయణపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో ప్రమోద్ కుమార్ సమావేశం నిర్వహించి సలహాలు సూచనలను తీసుకున్నారు. అలాగే మండలంలోని ఓట్ల సంఖ్యను పోలింగ్ బూతుల సంఖ్యను నాయకులకు వివరించారు.

# పదవీవిరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

(మొదటి పేజీ తరువాయి)

విరమణ అనేది సహజం అని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. పదవి విరమణ పొందిన అనంతరం కూడా పోలీసు కుటుంబ సభ్యులేనని, ఏలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నా ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎస్పి అన్నారు. అనంతరం గత సంవత్సరం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ గుండె పోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ మోహన్ సతీమణి స్వాతి కి చేయూత ద్వారా రెండు లక్షల రూపాయల చెక్కును జిల్లా ఎస్పి అందజేసి పరామర్శించి, మాట్లాడుతూ.. పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా కుంకుమార్చన

## వినాయకునికి ప్రత్యేక పూజలు

నల్లగొండ ఆగస్టు 30(ప్రజా జ్యోతి)

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రామగిరి లోని చందమామ టవర్స్ లో నెలకొల్పిన గణేష్ మండపం ముందు శుక్రవారం రాత్రి ఘనంగా భక్తి శ్రద్ధలతో స్వామివారికి కీర్తనలతో వేదమంత్రాల నడుమ మహిళలు కుంకుమ పూజను ఘనంగా నిర్వహిం



చారు.అనంతరం గణనాధునికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు .గణనాధునికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించి గణనాధుని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కావించారు ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అపార్ట్మెంట్ కు చెందిన మహిళలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేసిన దంపతులు



**మిర్యాలగూడ, ఆగస్టు 30,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న సరస్వతీ శిశుమందిర్ అవాసములో పేద విద్యార్థులకు శనివారం ఒక నెలకు సరిపోను నిత్యావసర సరుకులను స్థానిక హనుమాన్ పేటకు చెందిన జూలూరు ఉమాశంకర్, స్వాతి దంపతులు అందజేశారు. పేద విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రంలో ఆర్ఎస్ఎస్ నగర కార్యవహా సుధాకర్, మాజీ కౌన్సిలర్ చిలుకూరి శ్యామ్,అవాసం ముఖ్యులు చెన్న శ్రీను, తలకోల శ్రీనివాస్,చేరుపల్లి కరుణాకర్,పట్టణ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బంటు గిరి,పోరెడ్డి శ్రీను,దత్త గణేష్,శివ,అభి అవాసం విద్యార్థులు పాల్గొన్నారు.

# దళితుల సమస్యల పరిష్కారానికి కఠిన పోరాటం తప్పదు:

## రహదారి భవనంలో సమావేశమైన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఆలేరు, ఆగస్టు 30(ప్రజాజ్యోతి):**

దళితుల సమస్యల పరిష్కారానికి కట్టిన పోరాటం తప్పదని జిల్లా అధ్యక్షుడు బుషి మహేష్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని స్థానిక రహదారి భవనంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు బూషి మహేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల ముందు చేవెళ్ల డిక్లరేషన్‌లో సాక్షిగా ఇచ్చిన హామీ ప్రకారం దళితులకు ఇందిరమ్మ ఇండ్ల కింద ఆరు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు ప్రస్తుతం రియల్ ఎస్టేట్ కబ్జాదారుల బారిన పడుతున్నాయని, వాటిని వెంటనే రెగ్యులరైజ్ చేసి అసలైన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసిన అర్హులకు తక్షణమే నిధులు విడుదల చేయాలని, జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు అన్ని సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంబేద్కర్ అభయహస్తం పథకం క్రింద దళితులకు పది లక్షల రూపాయలు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. న్యాయమైన తమ డిమాండ్ల అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల ఎమ్మార్వో కార్యాలయాల ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని బూషి మహేష్ మాదిగ ప్రకటించారు.ఈ సమావేశంలో యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగళ్ళ రమేశ్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగ, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్ల శ్రీనివాస్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘీ స్వామి మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్, ఆలేరు మండల అధ్యక్షులు బైరపాక సురేష్, మోటకొండూరు మండల అధ్యక్షులు వంగపల్లి చిరంజీవి, ఆత్మకూరు మండలాధ్యక్షులు బొట్ల అనిల్, కలకుంట్ల రమేష్, యాదగిరిగుట్ట మండలం ప్రధాన కార్యదర్శి కుమార్, బొట్ల పరమేష్, ముద్దేపాక కృష్ణ, రామచెర్ల సిద్ధులు, బోగారం మురళి, బొట్ల సురేష్, నల్ల తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తో వరి పంటను దగ్ధం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి: సిపిఎం

**ఆలేరు, ఆగస్టు 30(ప్రజాజ్యోతి):**

ఆలేరు పట్టణం కొలనుపాక రోడ్ సమీపంలో గల పర్రె మైసమ్మ ప్రాంతంలో రైతు కందగట్ల శీను సాగుచేసిన వరి పంటను కొందరు వ్యక్తులు గడ్డి మందు చల్లి దగ్ధం చేసిన ఘటనపై సిపిఎం పట్టణ కమిటీ పరిశీలన చేసింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.ఏ. ఇగ్బాల్ మాట్లాడుతూ పేద రైతు పంటను దుండగులు నాశనం చేసిన ఘటనపై బాధ్యులను అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కందగడ్ల శీను మాట్లాడుతూ 1971లో సర్వే నంబరు 1114/15లో 11 గుంటల భూమిని ప్రభుత్వం తన తండ్రి పేరున అసైన్ చేసిందని, గత పదకొండు సంవత్సరాలుగా తాను ఆ భూమిలో సేద్యం చేస్తున్నానని తెలిపారు. అయితే కొంతమంది వ్యక్తులు కొంతకాలంగా తనను వేధింపులకు గురి చేస్తున్నారని, ఇటీవల తన పొలంలో ఏర్పాటు చేసిన కంచెను, కడీలను ధ్వంసం చేయడంతో పాటు, గట్టులో ఉన్న అరటి, బొప్పాయి చెట్లను నరికివేశారని వాపోయారు. దీనిపై ఆలేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ శుక్రవారం తాను లేని సమయంలో వచ్చి గడ్డి మందు చల్లి వరిపంటను నాశనం చేశారని కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ, భూమికి సంబంధించిన ఎలాంటి వివాదాలైనా చట్టపరమైన మార్గాల్లో, రెవెన్యూ అధికారుల ద్వారా పరిష్కరించుకోవాల్సి ఉందని, కానీ డబ్బు, అహంకారంతో పేద రైతును ఇబ్బందిపెట్టి పంటను నాశనం చేయడం తీవ్రమైన నేరమని



విమర్శించారు. బాధ్యులపై రెవెన్యూ అధికారులు, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరీగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేష్, మోరీగాడి అశోక్, మొరిగాడి అంజయ్య, ఎండి ఖలీల్, పరశురాములు పాల్గొన్నారు.

# వినాయకా... నాయకుల బుద్ధి మార్చయ్యా...!

## విద్యార్థుల పట్ల కాంగ్రెస్ వక్ర బుద్ధి మార్చాలని వినాయకునికి విగ్రహానికి ఎస్ ఎఫ్ ఐ నాయకుల వినతి

**మిర్యాలగూడ, ఆగస్టు 30,(ప్రజాజ్యోతి):**

విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదలలో కాంగ్రెస్ వక్రబుద్ధి మార్చాలంటూ శనివారం భారత విద్యార్థి పేడరేషన్ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యం లో పట్టణంలో ప్రకాష్ నగర్లో వినాయకుని విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ మాట్లాడుతూఅధికారంలోకి రాక ముందు విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వేంటనే. విడుదల చేస్తామని, అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ నాయకుల వక్ర బుద్ధి మార్చాలని విఘ్నేశ్వరుడికి వినతి పత్రంఅందజేయడం జరిగిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న



స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ , సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయాలని లేనిపక్షంలో వేలాది మంది విద్యార్థులను సమికరించి కాంగ్రెస్ ప్రభుత్వం పై చావోరేవోతెల్చుకుంటామని హెచ్చరించారు. సెప్టెంబర్ 2న నల్లగొండ జిల్లా లో మరియు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ఆందోళనలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్ రెడ్డి,తరుణ్,కార్తీక్ ,బాబు, సాయి పాల్గొన్నారు.

# 10 లక్షల విత్తనాల సేకరణ శ్రీకారం చుట్టిన పర్యావరణ పరిరక్షకులు

**మిర్యాలగూడ, ఆగస్టు 30,(ప్రజాజ్యోతి):**

పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన వనజీవి రామయ్య స్ఫూర్తి తో పది లక్షల విత్తనాల సేకరణ కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు పర్యావరణ పరిరక్షకులు పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన సందీప్ కుమార్ మిత్ర బృందం.వినాయక చవితి సందర్భంగా రోడ్డు వెంట వృదా గా వున్న మేడి కాయలు, దానిమ్మ, కాయలు, బెల్ పండు కాయలు, వెలగ కాయలు, చింత గింజలు, నిమ్మ కాయలు, జమ కాయల నుండి 2 లక్షల విత్తనాలు సేకరించారు. మొత్తంగా 9 లక్షల విత్తనాలు సేకరించగా, మరో 1 లక్ష విత్తనాలు సేకరణ చేసి మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో, అడవులు గుట్టలు, ఖాళీ, ప్రదేశాల్లో చల్లడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా అవిరేండ్ల సందీప్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ ఇంటి చుట్టుపక్కల మొక్కలు నాటాలన్నారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందన్నారు. మన పరిసరాల ప్రాంతాల్లో సిమెంట్ కంపెనీ లు, రైస్ మిల్లులు, విద్యుత్ ధర్మల్ ప్లాంట్ మొదలైన వాటి కారణంగా భూతాపం అధికంగా అవుతుందని, భూతాపం నుండి పర్యావరణాన్ని కాపాడాలంటే విత్తనాలు చల్లడం, మొక్కలు నాటడం వలన భూతాపం తగ్గుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో దైద. పవన్,ఉబ్బపల్లి రాజేష్, కందికంటి విష్ణు, షేక్ రుహిద్,పరంగి సైదులు, మేధా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పిన్న%శీ%వేణు గోపాల్ చారి పాల్గొని పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. యువతకు అభినందనలు తెలిపారు.



# ప్రధాని మోదీ తల్లిపై రాహుల్ వ్యాఖ్యలు నిరసిస్తూ రాహుల్ దిష్టిబొమ్మ దగ్ధం

ఆలేరు, ఆగస్టు 30(ప్రజా జ్యోతి):



బీహార్ ఎన్నికలలో తమ పార్టీ ఓడిపోతుందని తెలిసే ప్రధాని మోదీ తల్లిపై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ బిజెపి మండల, పట్టణ శాఖల ఆధ్వర్యంలో శనివారం ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ మాట్లాడుత దేశ ప్రధానిపై మాత్రమే కాకుండా ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని తీవ్రంగా విమర్శించారు. రాబోయే బీహార్ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందనే భయంతోనే రాహుల్ గాంధీ ఇలాంటి వ్యాఖ్యలకు దిగజారారని అన్నారు. ఇకపై ఇలాంటి చర్యలు కొనసాగితే బీజేపీ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. మోదీ ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల వల్ల పేదలు, మధ్యతరగతి కుటుంబాలు లబ్ధి పొందుతున్నారని, దేశ ఆర్థికాభివృద్ధి, రక్షణ రంగాల్లో మోదీ శక్తివంతమైన నాయకుడని అన్నారు. ప్రపంచ దేశాలే ప్రధాని మోదీకి అత్యున్నత గౌరవ పురస్కారాలు అందజేస్తున్న వేళ, ఇక్కడ కాంగ్రెస్ నాయకులు విమర్శించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామిటికార్ కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వడ్డేమాన్ నరేందర్, పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు ఎలగల వెంకటేష్, సుంకరి సృజన్ కుమార్ గౌడ్, శేషత్వ అమరేందర్, సీనియర్ నాయకులు పసుపునూరి వీరేశం, ఎలగందుల సురేష్, సముద్రాల శ్రీనివాస్, బందెల సుభాష్, పూల హనుమంతు, సుక్కరాజు, బైరి మహేంద్ర గౌడ్, వడ్డేపల్లి కిషన్, గాజుల సారయ్య, గుర్రం నరసింహులు, దూడల అజయ్, మధు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వ్యక్తి మృతి

నిడమనూరు, ఆగస్టు 30(ప్రజాజ్యోతి)



:చీరతో ఫ్యాన్ ఉరి వేసుకొని దుబ్బకుల రమణా రెడ్డి(46) ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తుమ్మడం గ్రామానికి చెందిన దుబ్బకుల రమణా రెడ్డి కిరాణా షాప్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య,ఇద్దరు కూతుళ్ళు సంతానం జన్మించారు .శుక్రవారం రాత్రి సమయంలో మద్యం మత్తులో కిరాణా షాప్ లో ఉన్న అత్త మంగమ్మ కి ఫోన్ చేసి తాను చనిపోతున్నాను అని చెప్పి వెంటనే చీరతో ఉరివేసుకొని చనిపోయినాడు.తన కుటుంబ సభ్యులు షాప్ షట్టర్ తెరిచి చూడగా తాను అప్పటికే మృతి చెందాడు. మృతుడి తమ్ముడు దుబ్బకుల కోటిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి



నాంపల్లి, ఆగస్టు,30 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మండల స్థాయి ఎస్ జీ ఎఫ్ ఆటల పోటీలను శనివారం మండల అభివృద్ధి అధికారి శర్మ, మండల విద్యాధికారి కె.మల్లికార్జున్ రావు, జిహెచ్ఎంసి ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. కోకో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలకు 14 నుంచి 17 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలుర బాలికలు పాల్గొన్నట్లు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా మనిషికి, మనిషికి మధ్య ప్రేమనురాగాలు పెంచుతాయని అన్నారు. కార్యక్రమంలో సిఆర్పీ కేశవులు, ఉపాధ్యాయులు, నిర్మల, సైదులు, కృష్ణ,విద్యా వతి, జడ్.పి.హెచ్.ఎస్ నాంపల్లి, పసునూర్, ముష్టిపల్లి, కేజీబీవీ ,మోడల్స్ పెద్దాపురం విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్: సిపిఎం



ఆలేరు, ఆగస్టు 30(ప్రజా జ్యోతి):

మండల వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఆలేరు మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల వినతిపత్రాన్ని తహసీల్దార్ ఆంజనేయులుకు సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ మండలంలో అనేక సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఆలేరు, కొలనుపాక రహదారిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని, ఆలేరు, మంతపురి మార్గంలో ఉన్న లో లెవెల్ కాజ్ వేలను హై లెవెల్ బ్రిడ్జిలుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు ఎకరాకు ఇరవై వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, రైతులకు యూరియా కొరత నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. గుండ్లగూడెం, పెంబర్తి గేట్ వరకు ఉన్న పాత జనగాం హైవే రహదారి గుంతలమయమై రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, దానిని తక్షణమే మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆలేరు ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి పూర్తి స్థాయి వైద్య సదుపాయాలు అందించాలని, ఆలేరు, సాయిగూడెం, మదనపల్లి, కొల్లూరు, తూర్పుగూడెం, గొలను కొండ వరకు బీటీ రహదారి నిర్మించాలని, వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారులను మరమ్మత్తు చేయాలని, మండల వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు చేపట్టి అంటువ్యాధులు నివారించాలని, గ్రామాల్లో కోతులు, కుక్కల బెడద నివారణకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు జూకంటి పౌలు, పిక్క గణేష్ సత్యరాజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, మండల కమిటీ సభ్యుడు చౌడబోయిన యాదగిరి, సిపిఎం సీనియర్ నాయకులు గ్యార భాస్కర్, చెక్క పరుశురాములు, కొండం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమర్జనం కోసం కావలసిన ఏర్పాటు చేయాలని వినతి

నార్కట్ పల్లి, ఆగస్టు 30 ( ప్రజా జ్యోతి ): వినాయక నిమర్జనం సమయం దగ్గర పడుతున్న సందర్భంగా నిమజ్జనం కోసం నార్కట్పల్లిలోని పెద్ద చెరువులో చిన్న పెద్ద అని తేడా లేకుండా నిమజ్జనం చేయడం కోసం ప్రత్యేకమైన ఏర్పాటు చేయాలని నార్కట్పల్లి మండలం బిజెపి మండల అధ్యక్షులు మేడ బోయిన శ్రీనివాస్ యాదవ్ స్థానిక ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి బిక్కంటి గణేష్, బీజేవైఎం మండల నాయకులు రామలింగం పాల్గొన్నారు.



## వినాయక మండపాలను పరిశీలించిన ఏసిపి శ్రీనివాస్ నాయుడు

గుండాల ఆగస్టు 30( ప్రజా జ్యోతి):

గుండాల మండల పరిధిలోని వినాయక మండపాలను యాదాద్రి భువనగిరి జిల్లా ఏసీపి శ్రీనివాస్ నాయుడు స్థానిక ఎస్సై తేజం రెడ్డితో కలిసి వినాయక మండపాలను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పూజలు నిర్వహించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రకాష్,సైదులు శ్రీనివాస్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు

నార్కట్ పల్లి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి ) : బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు చెరుకు సుధాకర్ జన్మదినం సందర్భంగా ఈరోజు నకిరేకల్ లో ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సాల్వాతో సత్కరించి అభినందనలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చింత సైదులు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో చెరుకు సుధాకర్ అన్న మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల గూర్చి చర్చించడం జరిగింది.



# గోవిందన్నగూడెంలో ఒకే ఒక్క వినాయకుడు



నిడమానూరు, ఆగస్టు 30(ప్రజాజ్యోతి)

:30 ఏళ్లుగా గ్రామం మొత్తానికి ఒకే వినాయకుడిని ప్రతిష్ఠించి ఐకమత్యాన్ని చాటుకుంటున్నారు . నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు మండలం గోవిందన్నగూడెం గ్రామస్థులు గల్లీగల్లీకి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న నేటి కాలంలో కులమతాలకు అతీతంగా తమ గ్రామంలో ఒకే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. తమ సంప్రదాయం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఓటర్ లిస్ట్ పై అఖిలపక్ష సమావేశం.



నడిగూడెం ,ఆగస్టు 30, ప్రజా జ్యోతి:

వచ్చే గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల కొరకు వార్డుల వారిగా గ్రామపంచాయతీ కార్యాలయం నందు ముద్రించిన వాటర్ లిస్ట్ పై నడిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్ అధ్యక్షతన శనివారం అన్ని పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.సమీక్షలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఓటర్ లిస్టు తప్పులు తడకగా ఉందని, ఒకే కుటుంబానికి సంబంధించిన కుటుంబ సభ్యుల ఓట్లు వేరు వేరు వార్డులలో ఉన్నాయని అలాంటి ఓట్లను సవరించాలని అధికారులకు సూచించారు.ఓటర్ లిస్టులో సవరణలు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ఓ సతీష్ కుమార్,తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీఓ విజయ్ కుమారి, సూపరిండెంట్ సయ్యద్ ఇమామ్,అఖిలపక్ష నాయకులు దున్న శ్రీనివాస్, పల్లా నర్సిరెడ్డి,బెల్లంకొండ సత్యనారాయణ, బండారు వీరబాబు, మిట్టగడుపుల మోష పాల్గొన్నారు.

# మొక్కలను సంరక్షించినప్పుడే లక్ష్యం నెరవేరుతుంది: పిడి అప్పారావు.

నడిగూడెం ,ఆగస్టు 30 ,ప్రజా జ్యోతి:

నాటిన ప్రతి మొక్కను సంరక్షించినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని జిల్లా డిఆర్డిఏ పిడి అప్పారావు అన్నారు.శనివారం మండలంలోని కేశవాపురంలో నిమ్మ ముక్కలు,వేణు గోపాలపురంలో, చెరువు కట్టపై ఈత మొక్కలు, బృందావనపురంలో రహదారిపై నాటిన మొక్కల ప్లాంటేషన్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంచే బాధ్యతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవి నాయక్, ఈసీ శ్రీనివాస్, టిఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు..



# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



గణేశ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్



పట్టణంలో మురికి కాల్వ ప్రాంతాలలో ఫాగింగ్ చేస్తున్న సిబ్బంది

ఆలేరు, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):

త్వరలో జరగనున్న గణేశా నిమజ్జనం సందర్భంగా గోధుమ కుంట వద్ద ఏర్పాటుచేసిన నిమజ్జనం ఏర్పాట్లను శనివారం జిల్లా అదనపు (స్థానిక సంస్థలు)కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం సమయానికి ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు, పరిశు భ్రత అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు గణేష్ నిమజ్జనం సాంప్రదాయ పండుగ అయినప్పటికీ ప్రజా భద్రత, పరిశుభ్రతకు ప్రా ధాన్యం ఇవ్వాలి. మున్సిపల్ అధికారులు, పోలీసులు, ఇతర శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలి అని సూచించారు. అనంతరం ఆలేరు పట్టణంలోని మూడవ వార్డు, నాలుగు వార్డులలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది దోమల వ్యాప్తి నివారణ చర్యలలో భాగంగా సంబంధిత వార్డులలో గల్లీబయట ప్రాంతాల్లో ఫాగింగ్, లార్విసైడ్ స్ప్రేలు, చెరువులు, కాలువలు, మలిన జల ప్రదేశాలలో నూనె చల్లడం వంటి చర్యలు చేపట్టారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణలో ప్రజలు సహకరించాలని, ఇంటి ప్రాంగణంలో నీరు నిల్వ ఉండనివ్వకూడదని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బి. జగన్మోహన్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వీరస్వామి, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

తెలంగాణ ఉద్యమకారుల జెఏసి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 30(ప్రజాజ్యోతి)



:తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గోనె విజయ, ఖమ్మంపాటి లక్ష్మమ్మలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో సుమారు 1200 మంది అమరులైనారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు కూడా కేసులకు భయపడకుండా ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమ సాధనలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారుల కు ఎన్నికల ముందు ఇచ్చిన 25 వేల రూపాయల పెన్షన్,250 గజాల ఇంటి స్థలం, నాలుగు గదుల ఇంటి నిర్మాణం, సాధారణ ప్రమాద భీమా, కార్పొరేట్ తరహాలో ఉచిత వైద్యం వంటి హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు.అదేవిధంగా అస్సాం, ఒరిస్సా, రాష్ట్రాల తరహాలో 100 ఎకరాల్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తక్షణమే హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జెఏసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పుట్టా సోవమ్మ,కార్యదర్శి నోముల ఉమా,పట్టణ అధ్యక్షురాలు బంటు ఎల్లమ్మ, కార్యదర్శి కొమ్మాండ్లపల్లి సుజాత,పట్టణ కమిటీ సభ్యులు మాచర్ల రామలక్ష్మి,సాయని సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి :ఎంఈవో

నాగారం ఆగస్టు 30 ప్రజా జ్యోతి.

శారీరక, మానసికఉల్లాసానిచ్చే క్రీడాలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వర్ధమానుకోట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండలస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో దాతలు డీఎస్పీ సైరెడ్డి వెంకట్‌రెడ్డి, యారాల రాంరెడ్డి, ఈదుల మురళీ, ఈదుల యాదగిరిల సహాకారంతో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మండల స్థాయి క్రీడల్లో అండర్%-%14 బాలుర కబడ్డీ విభాగంలో ప్రథమ బహుమతి ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, బాలికల విభాగంగాలో కబడ్డీ ప్రథమ బహుమతి కేజీబీవీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, అండర్%-%17 బాలుర కబడ్డీ విభాగంగా ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, బాలికల విభాగంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, అండర్%-%14 బాలుర ఖోఖో విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, బాలికల విభాగంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ పసునూర్, అండర్%-%17 బాలుర ఖోఖో విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ పసునూర్, బాలికల విభాగంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, అండర్%-%14 వాలీబాల్ విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, అండర్%-%17 విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ నాగారం పాఠశాలలు గెలుపొందినట్లు తెలిపారు. అనంతరం కబడ్డీ, ఖో%-%ఖో, వాలీబాల్ ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.ఐలయ్య, విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్, దాతలు యారాల రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఈరేటి స్వప్న అంజయ్య, ప్రధానోపాధ్యాయులు ఎండీ బురహనొద్దీన్, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ యాకయ్య, ఫిజికల్ డైరెక్టర్‌లు కృష్ణమూర్తి, రమేష్, కలమ్మ, మహేశ్వరి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక స్వామి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి -హుజూర్ నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోతి సంపత్ రెడ్డి

హుజూర్ నగర్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):



వినాయక స్వామి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని హుజూర్ నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోతి సంపత్ రెడ్డి అన్నారు. శనివారం హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మూడో వార్డుకు విచ్చేసి వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కమిటీ సభ్యులు వారికి శాలువాతో సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకతీతంగా ఐక్యతతో ప్రతి సంవత్సరం వినాయక చవితి కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ, అన్నదానంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అకౌంటెంట్ శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వీరారెడ్డి, లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు సంజీవరెడ్డి, సలహాదారుల శంకర్రావు, సెక్రెటరీ ఇంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి శ్రీనివాస్, సత్యనారాయణ, కమిటీ సభ్యులు ఈశ్వర చారి, వెంకట్ రెడ్డి, గడ్డం రాజు, అచ్చాలు సభ్యులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తో మృతి చెందిన మొలుగూరి నరసయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం.

నడిగూడెం, ఆగస్టు 30, ప్రజా జ్యోతి:



సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో ఇటీవల కరెంటు షాక్ తో మృతి చెందిన మొలుగురి నర్సయ్య కుటుంబాన్ని ఏ సమయంలోనైనా ఆదుకుంటామని రత్నవరం గ్రామం మాజీ సర్పంచ్ రామిని విజయవర్ధన్ రెడ్డి వారికి తక్షణసాయంగా 10000 రూపాయలు ఇచ్చి వారి చిన్నపిల్లల చదువుల విషయంలో గానీ, కుటుంబ పోషణలో గాని, నేను ముందుంటానని నరసయ్య గ్రామంలో ఏ విషయంలోనైనా ముందుండి గ్రామానికి సేవ చేసిన వ్యక్తి, అతనిని గ్రామస్తులు ఎప్పటికీ మరచిపోకుండా గుర్తుపెట్టుకుంటారని అతను చిరస్మరణీయుడని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నందిగామ రామారావు, కాంపాటి ఉపేందర్, దాట్ల నాగేశ్వరరావు, కలకొండ వీరయ్య, గజ గంటి శ్యాం కుమార్, కాంపాటి ప్రతాప్, దున్న మీనయ్య,మొలుగురి సైదులు, మొలుగూరి కోటయ్య ఆదిమల్ల తిరపయ్య, మొలుగూరి సైదులు మొలుగూరి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



గుండాల ఆగస్టు 30( ప్రజా జ్యోతి):

గుండాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై నరేంద్ర మోడీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బుక్క చంద్రశేఖర్ వెంపటి సురేష్ మండల ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ దివాకర్ రెడ్డి మాజీ మండలాధ్యక్షుడు జక్కిరెడ్డి మదన్మోహన్ రెడ్డి బండి యాదగిరి ఆవుల సాయి తేజ గుండాల బూత్ అధ్యక్షుడు నల్ల నరేష్ పాల్గొనడం జరిగింది.

# ప్రతి విద్యార్థి లో ఒక ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుంది

-ప్రియదర్శిని విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డి

హుజూర్ నగర్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):




ప్రతి విద్యార్థి లో ఒక ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందనీ ప్రియదర్శిని విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సిహెచ్ బాలు ఆధ్వర్యంలో జరిగిన ఫ్రెషర్స్ పార్టీలో శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఫ్రెషర్ పార్టీతో కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ,నిత్య కృషితో లక్ష్యాలను సాధించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా విద్యార్థులు మారాలన్నారు.అనంతరం విద్యార్థుల చేత రూపొందించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

పలు సమస్యలపై తహసీల్దార్ కార్యాలయంలో వినతి

నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

నాంపల్లి, ఆగస్టు, 30(ప్రజాజ్యోతి)

:మండలంలో నెలకొన్న పలు సమస్యలపై శనివారం నాంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస రెడ్డి పాల్గొని మాట్లాడారు. కిష్టరాయిని పల్లి ముంపు గ్రామ బాధితులకు నష్టపరిహారం చెల్లించి, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. బీటీ రోడ్డు సౌకర్యం లేని అన్ని గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీలు, డబుల్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలి. మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,బస్టాండ్ ఏర్పాటు చేయాలి. నూతన గ్రామ పంచాయతీలలో సొంతభవనం నిర్మించాలి. అలాగే నూతన రేషన్ షాపులు ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి. ఇంకా రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలి. ఎన్నికల హామీలలో భాగంగా వృద్ధాప్య పింఛను రూ. 4వేలకు పెంచి అందజేయాలి. మండలాన్ని రెవెన్యూ



డివిజన్ గా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాస అమరేందర్ రెడ్డి, శంకర్ నాయక్,పోగుల వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి శేఖర్,గిరిబాబు బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, మండల ప్రధాన కార్యదర్శులు కాంతరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, భాస్కర్ నాయక్, నాంపల్లి శివ, శ్రీనివాస్, మారేపాకుల శివ, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఉత్తమ్ తోనే అభివృద్ధి సాధ్యం

చింతలపాలెం ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) :

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రూ.68 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఆర్ఆర్ఎస్‌సీపీ నిధులతో రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరయ్యాయని, పనులు పూర్తయ్యాక కాలనీకి రోడ్డు సౌకర్యం మరింత మెరుగవుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎల్లప్పుడూ సహకారం అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రంగాచారి, సీతారెడ్డి, మతిన్, అంకయ్య, శ్రీనివాసరెడ్డి, బాలచంద్రుడు, అంజయ్య, శంకరాచారి, వి.హుస్సేన్, రామకృష్ణారెడ్డి, డి.వెంకటరెడ్డి, వీరబాబు, సురేందర్, చంద్రయ్య, జి.వెంకటరెడ్డి, కొండల్ సార్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు

నాంపల్లి, ఆగస్టు, 30(ప్రజా జ్యోతి): మర్రిగూడెం మండలంలో సరంపేట గ్రామ శివారులో 500 సంవత్సరాల నుంచి కొలువైయున్న పురాతన శ్రీ స్తంభగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ సమీపంలోని కళ్యాణ మండపంలో గుప్త నిధుల కోసం గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి త్రవ్వకాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని స్థానిక పోలీసులకు సమాచారం చేరవేశారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలం చేరుకొని స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# ఓటర్ జాబితా పరిశీలన అభ్యంతరాలకు వారం గడువు పొడిగించాలి..

**పాలక వీడు, ఆగష్టు 30(ప్రజా జ్యోతి):**

శనివారం రోజున ఓటరు జాబితా పై పాలక వీడు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం ఎండిఓ లక్ష్మీ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీ మండల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ.. ఇట్టి జాబితాలో ఏమైనా సవరణలు ఉంటే ఈ రోజు సాయంత్రం( శనివారం) లోగా లిఖిత పూర్వకంగా అందజేయాలని, షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయవలసి ఉన్నదని తెలిపారు. ఈ సమావేశంలో పాలక వీడు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రమావత్ నరి నాయక్ మాట్లాడుతూ....ఓటర్ జాబితాను 28వ తారీకు గ్రామ పంచాయతీల ప్రదర్శించి అభ్యంతరాలు ఏమైనా ఉంటే 30వ తారీకు లోపు ఇవ్వమని చెప్పడం ఎలా అని ఆయన ప్రశ్నించారు ఓట్ల జాబితాలోని పరిశీలనకు అభ్యంతరాలకు మరింత గడువు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితాలో తప్పులు తడకగా ఉన్నాయని ఆయన అన్నారు. అంతేకాకుండా గ్రామంలో మరణించిన వారి ఓట్లను బిఎల్ఓ లు ఎన్నిసార్లు తొలగించమని చెప్పినా, ఓట్లు జాబితాలో నుంచి తొలగించలేదని ఆయన అన్నారు. అంతేకాకుండా ఓటర్ జాబితాలో ఒక గ్రామం ఓట్లు మరొక గ్రామంలో, కొన్ని కుటుంబాల వారి గా ఉన్నాయని వాటిని పరిశీలించి తొలగించాలని కోరారు. ఒక వార్డులో ఉండాల్సిన పేర్లు వేరే వార్డులలో రావడం,



వ్యక్తుల పేర్లు మళ్ళీ మళ్ళీ రిపీట్ అవటం లాంటివి తప్పులు చాలా ఉన్నాయని, వాటిని అన్నింటిని సరి చేసి, మళ్ళీ తప్పులు జరగకుండా చూడాలని అందుకు గాను వారం రోజులు గడువును పెంచి గ్రామాల వారిగా అఖిలపక్ష పార్టీల తో సమావేశాలు నిర్వహించి అనర్హుల ఓట్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామంలో ఇతర గ్రామాల్లో ఓట్లు ఉన్న వారిని పరిశీలించి అతను కోరుకున్న గ్రామంలోని ఓటు ఉంచాలని మరో చోట తొలగించాలని ప్రభుత్వానికి ఎలక్షన్ ఆఫీసర్లకు బిజెపి పార్టీ నుంచి అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శంకర్, పి కమలాకర్ తాశీల్దార్, కే వీరయ్య మండల పంచాయితీ అధికారి, వివిధ పార్టీల నాయకులు, సుబ్బారావు, గోపాల్ అంజిరెడ్డి, అనంత ప్రకాష్, బెల్లంకొండ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగినీ వేధింపు కేసులో మరొక వ్యవసాయ అధికారి సస్పెండ్...





**తుంగతుర్తి(నూతనకల్),ఆగస్టు 30, (ప్రజా జ్యోతి):**

మహిళా ఉద్యోగి ని వేధింపు విషయంలో శుక్రవారం తుంగతుర్తి మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ సస్పెండ్ కాగా శనివారం నూతనకల్ మండల వ్యవసాయ అధికారి మురళి బాబు ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తున్నట్లు శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. వీరిద్దరూ కలిసి తుంగతుర్తి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ విస్తరణాధికారిగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని ఆమె ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లి గురువారం రాత్రి ఫోన్ లో మాట్లాడుతూ మెసేజ్ లు చేస్తూ వేధింపులకు గురి చేశారని మహిళా ఉద్యోగి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ విచారణ జరిపి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై విచారణ నిర్వహించి వెంటనే నివేదిక సమర్పించాలని ఆయన జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వేధింపులకు గురిచేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఘనంగా మహర్షి డిగ్రీ కళాశాల ప్రెషర్స్ డే

**విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి**

**10 జీపీఏ సాధించే విద్యార్థులకు 10వేల నగదు బహుమతి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 30(ప్రజాజ్యోతి):**





సూర్యాపేట పట్టణం లోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాల ప్రెషర్స్ పార్టీ వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్,కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి,చైర్మన్ జిన్నె రమాదేవి మాట్లాడుతూ తాము ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు 2023లో మహర్షి డిగ్రీ కళాశాల తిరిగి ప్రారంభించామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా రాణించాలని అన్నారు. సెమిస్టర్ పరీక్షలలో 10కి 10 జీపీఏను సాధించే విద్యార్థులకు రూ.10 వేలు నగదు బహుమతిని అందజేస్తామన్నారు. తమ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ కోర్సును ఈ ఏడాది నుండి ప్రారంభించినట్లు తెలిపారు. యూనివర్సిటీ పరిధిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించవద్దని అన్నారు. తాము విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వండి

**పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరిన రాజకీయ పార్టీలు**

**పోలింగ్ స్టేషన్ల జాబితా, ఓటర్ లిస్ట్ ముసాయిదా తయారీపై సమావేశం**

చింతలపాలెం, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి): మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా గ్రామ పంచాయతీ వారీగా పోలింగ్ స్టేషన్ల జాబితా ముసాయిదా సిద్ధం చేయడం, ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణపై చర్చలు జరిగాయి. అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ప్రతినిధులు సమావేశంలో పాల్గొని పలు సూచనలు అందించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఓటర్ల జాబితా ఖచ్చితత్వంపై శ్రద్ధ వహించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వై. శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.వి. రామచంద్రరావు, తహసీల్దార్ టి. సురేందర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి ఎన్. భూపాల్ రెడ్డి, పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు.



## వైభవంగా అర్బన్ బ్యాంక్ గణేష్ నిమజ్జనం

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి)**

పురపాలక కేంద్రంలోని అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాలలో భాగంగా నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ సీఈవో సీత శ్రీనివాస్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మేళతాళ మృగంధల నడుమ ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి అనంతరం గణేష్ నిమజ్జనాన్ని పూర్తి చేస్తారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు ఏలే హరి శంకర్, సురపల్లి రమేష్, కొండమడుగు ఎల్ల స్వామి , సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, తూర్పునూరుశేఖర్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ రచ్చశ్రీనివాస, సిబ్బంది శ్రీనివాస్, లోకేష్ , సతీష్, భాను,పాండు, తదితరులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రం పక్కా భవనానికి శంకుస్థాపన...

రాజాపేట, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) రాజాపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎంఆర్సి భవనము పక్కన 9 లక్షల వ్యయం తో నిర్మించ తలపెట్టిన భవిత కేంద్రం పక్కా భవనం నిర్మాణానికి శనివారం మండల విద్యాధికారి చందా రమేష్ శంకుస్థాపన చేశారు. భవిత కేంద్రం భవనం, దివ్యాంగ పిల్లల టాయిలెట్ నిర్మాణానికి సమగ్ర శిక్షా ద్వార 9 లక్షల నిధులు మంజూరు ఆయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ పూర్ ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్, రాజాపేట ప్రధానోపాధ్యాయులు టి. రాజు, ఇంజనీర్ సహదేవ్, నేమిల మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి ఆడబిడ్డలకు వరం ... ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, ఆగస్టు 30 ( ప్రజా జ్యోతి ) :



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలకు వరమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ జయ ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్ వీరాబాయి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, నాయకులు బత్తుల విప్లవకుమార్, ఎండి హన్ను, కొయ్యడ సైదులు గౌడ్, బొడిగె బాలకృష్ణ, సందగళ్ళ సతీష్ గౌడ్, బోయ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన వద్దు. ఏ. వో. పద్మజ



రాజాపేట, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)దశలవారీగా రైతులందరికీ అవసరమైన యూరియా తప్పక పంపిణీ చేయడం జరుగుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయాధికారిని పద్మజ అన్నారు. రెండు రోజులకోసారి రాజపేటకు యూరియా బస్తాలు వస్తాయని, రైతులు ఒకటి లేక రెండు బస్తాలు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకోవాలన్నారు. అవసరమైతే రైతులు మరో మారు వచ్చి యూరియా బస్తాలు తీసుకెళ్లాలని ఏవో కోరారు.

## పోలీస్ పహారాలో యూరియా పంపిణి



పాలక వీడు, ఆగష్టు 30(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం కేంద్రం లోని ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం లో యూరియా వచ్చిందని శనివారం ఉదయం 7గంటలకే రైతులు, మహిళలు దాదాపుగా 200మంది అక్కడకు వచ్చి లైన్ లో నిలబడటం జరిగింది.ఒక్కో వ్యక్తి కి రెండు కట్టల చొప్పున ఇస్తున్నారని ఇంట్లో ఆడవారిని కూడా తీసుకురావటం, తంబు పడక, సిగ్నల్ లేక కొంత ఆలస్యం అయింది. పోలీస్ పహారాలో ఉన్న ఒక్క లారీ యూరియా ను సాయంత్రం 3గంటల వరకు ఇవ్వటం జరిగింది. ఇకనైన అధికారులు సకాలంలో స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు అంటున్నారు.

## విఘ్నేశ్వరస్వామి కి ప్రత్యేక పూజలు, అన్నదానం

చౌటుప్పల్, ఆగస్టు 30 ( ప్రజా జ్యోతి ) : చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ఏర్పాటుచేసిన శ్రీ వినాయక స్వామికి శనివారం చౌటుప్పల్



ఇన్స్పెక్టర్ జి మన్మధ కుమార్, ఎస్సై యాదగిరి గౌడ్, సీనియర్ పాత్రికేయులు దోనూరు రాంరెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు. అదేవిధంగా చౌటుప్పల్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక స్వామికి మాజీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

## సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యులు భాగస్వాములు కావాలి..వంగవీటి రామారావు

గరిడేపల్లి,ఆగస్టు 30,(ప్రజా జ్యోతి):



సమాజ అభివృద్ధిలో ఆర్యవైశ్యులందరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు కోరారు.శనివారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో మండల ఆర్యవైశ్య సంఘం,వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో చైర్మన్ ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్యవైశ్య సంఘం,వాసవి,వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ప్రజలకు సేవలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ఆర్యవైశ్య సోదరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమాజంలో సేవా తత్పరత పెంచేందుకు కృషి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా ఆర్యవైశ్యులంద రూ సంఘటితంగా సేవలు అందించాలని అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్,వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్,శ్రీరంగం రత్నాకర్, శ్రీరంగం ప్రసాద్,ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల గోపాలకృష్ణ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేబిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

హాలియా,ఆగస్టు30(ప్రజా జ్యోతి)

రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గారెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో వీధి కుక్కల నియంత్రణ రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీధుల్లో గుంపులు గుంపులుగా తిరిగే కుక్కలు ప్రమాదకరమైనవి అని తెలిపారు. ఇంట్లో పెంచుకునే కుక్కలను నిర్లక్ష్యంగా బయటకు వదిలిపెట్టకూడదని యజమాని పర్యవేక్షణలోనే బయటకు తీసుకువెళ్లాలని తెలిపారు.రేబిస్ వ్యాధి ప్రాణాంతకమని వీధి కుక్కల నుండి ఈ వ్యాధి సంక్రమించే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు.కుక్క కరిచిన పక్షంలో 24 గంటల్లోపు రేబిస్ ఇంజక్షన్ వేయించుకోవాలని సూచించారు. పట్టణంలో కుక్కలు నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లలిత, పర్యావరణ ఇంజనీర్ రవికుమార్ బిల్ కలెక్టర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సైబర్ నేరా ల నగదు రహిత లావా దేవిలపై అవగాహన సదస్సు

మునుగోడు, ఆగస్టు,( ప్రజా జ్యోతి )

మండల కేంద్రంలోనిజిల్లా సహకారం బ్యాంకు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు మరియు నగదుమాట్లాడుతూ రైతులకు నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. అలాగే రైతులకు బ్యాంకు ద్వారా సంఘం ద్వారా రైతులకు అందించే స్వల్పకాలిక రుణాల పై కేంద్ర ప్రభుత్వం అందిచే ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించారు.అదేవిధంగా స్వల్పకాలిక అప్పుపై వర్తించే 3% ఇంట్రెస్ట్ మాఫీ గురించి సక్రమముగా వడ్డీలు కట్టిన రైతులకు వర్తిస్తుందని అదేవిధంగా 10 నిమిషలలో గోల్డ్ లోన్ మంజూరీ చేయుట గురించి మరియు కొత్తగా ఇల్లు నిర్మాణమునకు మరియు ఇల్లు కట్టిన వారికి కూడా భూమి తనఖా పెట్టుకొని తక్కువ వడ్డీకే సులభ తరముగా మరియు తక్కువ డాక్యుమెంటేషన్ తో ఋణ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అందిచే ప్రమాద బీమా పథకం అమలు విధానం ఖాతాదారులకు మరణించిన యెడల వారి కుటుంబమునకు 2 లక్షల వరకు ప్రమాద బీమా వర్తింపు



చేస్తుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశమును వినియోగించుకోవాలని అన్నారు. మునుగోడు మండల రైతులు ఇట్టి అవకాశాలనూ వినియోగించుకొని లబ్ధిపొందాలని కోరారు. సైబర్ నేరాలపై జరిగే మోసలపై తీయాలి వ్యక్తులు మోసపూరిత వాగ్దానలపై తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని మరియు బ్యాంకు వారమని ఓటిపి కావాలని అడిగితే చెప్పవద్దని వారు తెలిపారు. ఇతర ఏమైన సలహాలు సూచనల కొరకు బ్యాంకు బ్రాంచ్ మునుగోడు నందు సంప్రదించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సుపర్వేజర్ నరేశ్ సంఘ కార్యదర్శి పాలకురి సుఖేందర్ సంఘ సిబ్బంది అశోక్ రెడ్డి,పురుషోత్తం,స్వామినాథ్,లింగస్వామి,శేఖర్,రాకేశ్, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టీ జాబితా లో బంజారాల చేర్పుపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయమైన వాదనలు వినిపించాలి

## - బంజారా సంఘం నాయకుల డిమాండ్

**మిర్యాలగూడ, ఆగస్టు 30,(ప్రజాజ్యోతి):**

బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చే విషయమై ఆదివాసులు వేసిన పిటిషన్ విషయమై సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసిందని దానిపై పూర్తి సమాచారంతో కోర్టుకు ప్రభుత్వాలు వివరణ ఇవ్వాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.శనివారం మిర్యాలగూడలో అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.1976కు పూర్వం గిరిజనుల స్థితిగతులు,డిమాండ్లపై సమగ్ర విచారణ జరిపి గిరిజన జాబితాలో బంజారాలను చేర్చడం జరిగిందని, తప్పుడు సమాచారంతో ఆదిలాబాద్ మాజీ ఏంపీ సోయంబాపురావ్,భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్ లు ఉన్నత న్యాయస్థానంలో పిర్యాదు చేసి గిరిజనుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారనిధ్వజమెత్తారు.భారతదేశంలోని పలు రాష్ట్రాలతో పాటు అనేక కేంద్ర పాలిత రాష్ట్రాల్లో బంజారాలు దుర్భర జీవితాన్నిగడుపుతున్నారని చెప్పారు.ప్రస్తుతం అమలు అవుతున్న రిజర్వేషన్లు బంజారా ప్రజల జనాభా కలుపుకొని దామాషా ప్రకారం ఇస్తున్నారనే సోయి ఆదివాసీ నాయకులకు లేకపోవడంవిచారకరమన్నారు.గిరిజన రిజర్వేషన్లు అంత



బంజారాలు లాక్కుంటున్నారనే అపవాదు సత్యదూరమన్నారు. కొన్ని ఏజెన్సీ ఏరియాలలో వంద శాతం ఆదివాసులు లబ్ధి పొందుతున్నారని అందులో బంజారాలు ఆరోపణలు చేయడం లేదని తెలిపారు.కేవలం మభ్యపెట్టే,రాజకీయ లబ్ధి పొందే ఆరోపణలు పిర్యాదులు చేసే బాపు రావ్,వెంకట్రావ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తప్పుడుఫిర్యాదులను మానుకోకపోతే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో బంజారా సంఘం నాయకులు మాన్య నాయక్, సైదానాయక్,సీతారాం నాయక్,మాత్రు నాయక్, మక్లానాయక్,అరుణ,లాలు,జవహర్ లాల్,నవీన్, కాపురా నాయక్,,శంకర్ నాయక్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తురక, కాశల అభివృద్ధికి నిధులు కేటాయిస్తా..

**హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ**



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 30, (ప్రజాజ్యోతి) :**

అభివృద్ధిలో వెనుకబడిన తురక, కాశల అభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి డబ్బులు కేటాయిస్తానని హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ తెలిపారు. శనివారం తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ కే బడే సాబ్ ఆధ్వర్యంలో ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రవ్యాప్తంగా దొరక కాశ కులాలకు చెందిన వారు రాళ్లను కొట్టి జీవిస్తున్నారని, అభివృద్ధిలో చాలా వెనుకబడిపోయారని వివరించారు. దీనికి స్పందించిన ఓవైసీ తన అభివృద్ధి నిధుల నుంచి కొంత డబ్బు కేటాయించి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో మాట్లాడి సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహీం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ రంజాన్ సహాబ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు షేక్ కరీం, మేడ్చల్ అధ్యక్షుడు షేక్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధి లక్ష్యం.. చైర్మన్ వంగవీటి రామారావు

**గరిడేపల్లి,ఆగస్టు 30,(ప్రజా జ్యోతి):**

గ్రంథాలయాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన గరిడేపల్లిలోని శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గరిడేపల్లిలో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించేందుకు 25 లక్షలు రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ నిధులు కు అదనంగా అవసరమైతే జిల్లా గ్రంథాలయ సంస్థ నుంచి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఉన్న పాత భవనాన్ని పూర్తిగా తొలగించి దాని స్థానంలో నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయ భవనాన్ని నిర్మించిన అనంతరం వాటి నిర్వహణ కోసం అదనంగా పుస్తకాల సేకరణ కోసం దాతలు ముందుకు వస్తే గ్రంథాలయాలకు పూర్వవైభవం లభిస్తుందని తెలిపారు.ఉన్నత స్థితికి చేరుకున్న విద్యార్థులు, ఆయా గ్రామాలకు చెందిన విద్యార్థులు నేడు మంచి ఉద్యోగంలో ఉన్నవారు,విదేశాలలో ఉన్నవారు గ్రంథాలయాల అభివృద్ధికి తమ



వంతు తోడ్పాటును అందించాలని కోరారు.గ్రంథాలయాలు పేద విద్యార్థులకే కాకుండా,గ్రామాల్లో ఉండే వృద్ధులకు,పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.గత చరిత్రలు ఇతిహాసాలు తాజా సమాచారాల కోసం ఎంతోమంది గ్రంథాలయాల పై ఆధారపడుతున్నారని ఆయన తెలిపారు.దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రంథాలయాల అభివృద్ధి కోసం సాయి శక్తుల కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ, గ్రంథాలయ అధికారి విజయభాస్కర్,పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి,సర్వారం సింగిల్ విండో చైర్మన్ పెండెం ముత్యాల గౌడ్,నాయకులు షేక్ చాందుమియా,సురభి సైదులు, మాజీ సర్పంచి మంగళగిరి నాగరాజు,సోమిరెడ్డి రామిరెడ్డి, బండ వెంకట నర్సిరెడ్డి,గ్రంథాలయ నిర్వాహకులు పిట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లీక్ అవుతున్న మిషన్ భగీరథ పైపు

## మరమ్మత్తులు చేపట్టాలంటున్న నాయకులు

**మిర్యాలగూడ, ఆగస్టు 30,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణ పరిధిలోని ఈదులగూడెం చౌరస్తా ప్రక్కన వార్డులోకి పోయే వీధి మొదట మిషన్ భగీరథ మంచినీళ్లు పైపుల లీకేజీ అయ్యి నీరు ప్రవహిస్తున్నది. దీనివల్ల పెద్ద గుంటలు పడి వాహనాలకు రాకపోకలకు పశువులు వెళ్లడానికి ఇబ్బంది ఏర్పడి, ప్రజలు ప్రమాదాలకు లోను అవుతున్నారు. ఆ గుంటలో రాత్రిపూట పడి గాయాల పాలైన సందర్భాలు కూడా ఉన్నవి. మంచినీరు ఎక్కువగా వృధా అవుతున్నది. దాదాపు రెండు మూడు ఎకరాల పొలానికి సరిపోయే నీరు వృధా అవుతున్నదని అక్కడ ప్రాంత ప్రజలు చెప్తున్నారు. ఈ లీకేజీ వలన భూమి మీద ఉన్న బ్యాక్టీరియాతో నీరు కలుషితమై వ్యాధులకు లోన అయ్యే అవకాశం కూడా ఉన్నది. ఈ వ్యవహారాన్ని శనివారం సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ ఇంజనీర్లు, మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి ఈ నీటి లీకేజీని అరికట్టి, గుంటలను కూడా పూడ్చివేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, ఈదులగూడెం శాఖ కార్యదర్శి గాయం రమణారెడ్డి , డివైఎఫ్ఐ నాయకులు అంజాద్, భవన నిర్మాణ కార్మికుడు బాల ధనుంజయ నాయుడు. దుర్గారావు గ్రామస్తులు ఉన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నాయకులు సహకరించాలి

చౌటుప్పల్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి ) : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సహకరించాలని చౌటుప్పల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి సందీప్ కుమార్ తెలిపారు. పోలింగ్ బూత్ లు, ఓటర్ల జాబితా తదితర విషయాలపై మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలను సేకరించారు.
ఈ సమావేశంలలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్, బి ఎస్ పి మండల పార్టీ అధ్యక్షుడు తరగం సుభాష్ తదితర ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# సమాజ సేవలో యువత ముందుండాలి

**మునగాల ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలంలోని తాడువాయి గ్రామంలోనీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం పరిధిలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లే పల్లి వెంకటేశ్వర్లు



ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలకు పిచికారి చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో ఎవరి ఇంటి ముందు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డెంగ్యూ ,మలేరియా వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాకాలంలో నీరు ఇంటి ముందు నిల్వ ఉంచకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం అర్చకులు సత్యనారాయణ శాస్త్రి, కోట ఆలీబాబా, కొలిశెట్టి నాగరాజు, లొడంగి మహేష్ ,జిల్లెపల్లి వినయ్ ,కుంభం వీరబాబు ,కుంభం శ్రీను, కోట వీరయ్య, కోట వెంకన్న, లడ్డు ,గ్రామపంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎం మయూరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మునుగోడు తాసిల్దార్ వినతి పత్రం





**మునుగోడు, ఆగస్టు 30,( ప్రజా జ్యోతి)**

మండల భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై వినతి పత్రం మునుగోడు తాసిల్దార్ కి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ఇన్చార్జి కాసాల జనార్దన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మండల పరిధిలో సమస్యలు కుప్పలు కుప్పలుగా ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం అధికారులు పూర్తిగా విఫలమయ్యారని గ్రామాలకు లింకు రోడ్లు లేవని,గ్రామాలలో మురికి కాలువల సమస్యల వల్ల దోమలు అధికంగా ఉండి ప్రజలకు విష జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని 30 పడకల ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు తో పాటు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్యను అందించాలని కోరారు. పట్టణ కేంద్రంలో ఉన్న వైన్స్ షాపులను ఊరు బయటకు తరలించాలని రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని అర్హులైన ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వాలని పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రతి రైతుకు సకాలంలో ఎరువు బస్తాలు యూరియా266 రూపాయలకే అందించాలని నకిలీ రసాయన మందులను అరికట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో ఉత్తమ్ పద్మావతి కి స్థానం కల్పించాలి

ఉమ్మడి నల్గొండ జిల్లా మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటనారాయణ

కోదాడ టౌన్ ,ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):

రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యేలలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఒకరు. అలాంటి ఎమ్మెల్యేకు మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించాలని ఉమ్మడి నల్గొండ జిల్లా మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపూడి వెంకటనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి త్వరలో అత్యున్నత పదవి చేపడతారని ఆయన ఆకాంక్షించారు. అభివృద్ధి పనుల్లో వేగవంతం, మరమ్మత్తుల్లో రాజీపడని గుణం, ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పద్మావతి రెడ్డికి మంత్రి పదవి బాధ్యతలు చేపడితే రాష్ట్ర అభివృద్ధితోపాటు, కోదాడను మరింత సుందరీకరంగా తీర్చిదిద్దుతారని అన్నారు. రాష్ట్రంలోనే శరవేగంగా అభివృద్ధి చెందిన పట్టణాల్లో కోదాడ రూపురేఖలు మారుస్తారని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



# కుంకుమార్చనతో విఘ్నేశ్వరుడి అనుగ్రహం పొందవచ్చు

### పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 30(ప్రజాజ్యోతి):**



కుంకుమార్చనతో విఘ్నేశ్వరుడి అనుగ్రహం పొందవచ్చునని పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు,బిఆర్ ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద శనివారం రాత్రి భక్తిశ్రద్ధలతో మహిళలచే కుంకుమార్చన ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేసే కుంకుమార్చన లో మహిళలు సామూహికంగా పూజలో పాల్గొనడం ద్వారా భక్తులు విగ్నేశ్వరుడి అనుగ్రహం పొందవచ్చని తెలిపారు.ఈ కుంకుమార్చనతో కోరిన కోరికలు నెరవేరుతాయని శ్రేయస్సు,ధన సంపద,అష్టైశ్వర్యాలు అదృష్టం కల్గి ఆటంకాలు తొలగిపోతాయని తెలిపారు.వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలకు 45 వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో వాయనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కుక్కడపు భిక్షం,సందీప్,కృష్ణ, వేణు ,ఉపేందర్, కార్తీక్,శంకర్,శివ,శ్రీకాంత్,ఉప్పి,సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై రాజకీయ నాయకులతో సమావేశం

**గరిడేపల్లి,ఆగస్టు 30,(ప్రజా జ్యోతి):**



రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు గురువారం గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్యామ్ సుందర్ ప్రసాద్ మాట్లాడారు.ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఓటర్లు ఓటు వేసేందుకు ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల పైన అవగాహన పరిచారు.పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల, సిబ్బంది కోసం ఏర్పాటు చేయబోయే వసతులపైన ఆయన వివరించారు.ఓటర్ లిస్టులో తప్పులను సరి చేసుకొని డబల్ ఓట్లు లేకుండా అన్ని పార్టీల సహకారంతో ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా ఒకరికి ఒకరు సహకారంతో చనిపోయిన ఓటర్లను గుర్తించి వాటిలో ఏమైనా తప్పులు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని మండల నాయకులకు అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, ✓హసిల్దార్ బండ కవిత,ఏపీవో సురేష్, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలి

కోదాడ టౌన్,ఆగస్టు 30 ( ప్రజా జ్యోతి):

విద్యార్థులు విద్యతో పాటు ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకటనారాయణ అన్నారు. శనివారం తమ పాఠశాల /కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని పాలేరు జలాశయంలో నిమర్జనం చేశారు. అంతకు ముందు ఖమ్మం క్రాస్ నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు విద్యార్థినిలతో కలసి పట్టణంలో కోలాటంతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యతో పాటు ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాల్లో పాల్గొని మన సంస్కృతి సంప్రదాయలను భావి తరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో అకాడమిక్ ఇంచార్జ్ బోయినపల్లి గోవర్ధన్, అధ్యాపకులు కన్నయ్య, రాయుడు, రవీందర్ నాయక్, నాంచారాయ్య, వెంకటేష్, దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, రూబెన్, మధు, నాగిరెడ్డి,బ్రాహ్మణి, సుజాత, శాంత కుమారి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

### విశ్రాంత ఉద్యోగుల సమూహిక జన్మదిన వేడుకలు

### రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ. సీతారామయ్య

**కోదాడ టౌన్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):**

విశ్రాంత ఉద్యోగులు సమస్యలకు దూరంగా ఉంటూ వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని స్థానిక



పెన్షనర్స్ భవన్ లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఆగస్ట్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి.బొల్లు.రాంబాబు, అమృత రెడ్డి,రఘువర ప్రసాద్, విద్యాసాగర్, ,పొట్ట జగన్మోహన్ రావు, హనుమా రెడ్డి,భ్రమరాంబ,శోభ,గడ్డం. నరసయ్య, ఖలీల్ అహ్మద్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు విద్యతో పాటు ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలి

**కనుల పండువగా గణేష్ నిమజ్జనోత్సవం**

**సాంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తీసుకెళ్లాలి**





**కోదాడ టౌన్,ఆగస్టు 30 ( ప్రజా జ్యోతి):**

విద్యార్థులు విద్యతో పాటు ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకటనారాయణ అన్నారు. శనివారం తమ పాఠశాల /కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని పాలేరు జలాశయంలో నిమర్జనం చేశారు. అంతకు ముందు ఖమ్మం క్రాస్ నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు విద్యార్థినిలతో కలసి పట్టణంలో కోలాటంతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యతో పాటు ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాల్లో పాల్గొని మన సంస్కృతి సంప్రదాయలను భావి తరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో అకాడమిక్ ఇంచార్జ్ బోయినపల్లి గోవర్ధన్, అధ్యాపకులు కన్నయ్య, రాయుడు, రవీందర్ నాయక్, నాంచారాయ్య, వెంకటేష్, దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, రూబెన్, మధు, నాగిరెడ్డి,బ్రాహ్మణి, సుజాత, శాంత కుమారి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు

**శారీరక దారుఢ్యం కొరకుప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొనాలి**

**డిఎస్పి కె శివరాం రెడ్డి**

నల్గొండ ఆగస్టు 30(ప్రజా జ్యోతి)
క్రీడలు ఆరోగ్యానికి శరీర దృఢత్వానికి ఎంతో మేలు ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొనాలి అని నల్గొండడిఎస్పి శివరామిరెడ్డి అన్నారు. సమాజంలో ప్రతి పౌరుడు శారీరక దారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యం కొరకు ఆటలలో పాల్గొనాలని అన్నారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన రన్నింగ్ పోటీల విజేతలకు ఆయన తన కార్యాలయంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అధికారి ఎం.డి.యాకూబ్ అలీ మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల పోటీలకు సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాలడుగు నాగార్జున, ప్రభాకర్ రెడ్డి, హనుమంతరావు,ప్రభాకర శర్మ,హరి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం గారూ... మా నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి సారూ..





## ముఖ్యమంత్రిని వేడుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, ఆగస్టు 30,(ప్రజాజ్యోతి):**

గత పాలకుల నిర్లక్ష్యం తో అభివృద్ధిలో వెనుకబడి ఉన్న మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలంటూ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) వినతి చేశారు. స్థానిక ఎన్నికలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక క్యాబినెట్ కమిటీ సమావేశానికి వెళ్లిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్. సమావేశం అనంతరం జిల్లా శాసనసభ్యులు అందరితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో శ్రామికులు,కార్మికులు, గిరిజనులు అధికంగా ఉన్నారని నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరు చేయాలని కోరారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

**నాగార్జునసాగర్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని మండల విద్యాశాఖ అధికారులు అన్నారు,శనివారం నాగార్జునసాగర్ హిల్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న సాదు రవీందర్ పదవి విరమణ పొందారు,ఈ సందర్భంగా పదవి విరమణ కార్యక్రమం నాగార్జునసాగర్ లో ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి పెద్దవూర మండల విద్యాశాఖ అధికారి రాములు,తిరుమలగిరి సాగర్ మండల అధికారి శ్రీను,పాల్గొన్నారు,అనంతరం పదవి విరమణ పొందిన రవీందర్ కుమార్ ను శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు,ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన రవీందర్ సేవలను కొనియాడారు,అనంతరం ఎంఈఓ మండల మాట్లాడుతూ గత 35 సవంత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధినిర్వహణలో అంకితభావంతో పని చేసి పదవీ విరమణ చెయ్యడం గొప్ప




విషయమన్నారు.రవీందర్ జీవితంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ఉపాధ్యాయ వృత్తి చేపట్టి అనేక మంది విద్యార్థిని విద్యార్థులను తనదైన శైలిలో విద్యనందించి వారి సేవలు పాఠశాలకు అనేకం ఉన్నాయని,పదవి విరమణ తర్వాత ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నామని,అన్నారు,ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు అనసూర్య,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు,దాసరి రాజశేఖర్, ఆదర్శ ఉన్నత పాఠశాల మోడల్ (హై స్కూల్) ప్రధాన ఉపాధ్యాయులు శేషు,నందికొండ బీసీ తదితరులు పాల్గొన్నారు.

# నంది గణేష్ యూత్ మహా అన్న సమారాధన కార్యక్రమం

## గణనాథుని అనుగ్రహం భక్తులందరిపై ఉండాలి

**నాగార్జునసాగర్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు పట్టణంలో సంబరాలు అంబరాన్ని అంటాయి,ఈ నేపథ్యంలో నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ లో నంది యూత్ 20 వ గణేష్ పంచరాత్రుల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, శనివారం మహా అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య, సాగర్ ప్రాజెక్టు ఎస్ పిఎఫ్ ఆర్ఐ శ్రీనివాసరావు,జెన్కో ఆర్ఐ ప్రతాప్ నాయుడు,పాల్గొన్నారు,అనంతరం మండపంలో ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకుని స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా నంది గణేష్ యూత్ కమిటీ సభ్యులు సాలువతో ఘనంగా సన్మానించారు అనంతరం అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు, ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ ఊరేగింపు నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచనలు చేశారు,ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నంది గణేష్ యూత్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా గణేష్ పంచరాత్రులు ఏర్పాటు చేస్తున్నామన్నారు,గణేశుని అనుగ్రహం స్వామివారి ప్రసాదం, స్వీకరించిన వారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు,అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొన్న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.అన్న సమారాధన కార్యక్రమా నికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో నంది గణేష్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు,అనిల్ కోసిక,అనుప్ రెడ్డి, పెనుగొండ శ్రీనివాస్,శ్యాం,శివ,రెహాన్ తదితరులు పాల్గొన్నారు



## సోషల్ మీడియాలో వచ్చే ప్రతివార్త నిజమని నమ్మవద్దు ..సబ్ ఇన్స్పెక్టర్ కస్తాల గోపికృష్ణ

**పెన్ పహాడ్ ఆగస్టు30( ప్రజాజ్యోతి):**



మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో జరిగిన ఒక ఘటన సోషల్ మీడియాలో తప్పుడుప్రచారం అవుతు, ప్రజల్లో చర్చనీయాంశమైంది,హెడ్ కానిస్టేబుల్ యాదగిరి మద్యం మత్తులో విచారణకు వచ్చాడు అంటూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్త వైరల్ గా మారింది. అయితే ఆ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని స్థానిక పోలీసులు స్పష్టంగా ఖండించారు. శుక్రవారం మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో వ్యవసాయభూమి పైపులైన్ ధ్వంసం చేసిన ఘటనపై విచారణ కోసం హెడ్ కానిస్టేబుల్ యాదగిరి అక్కడికి వెళ్లారు.కానీ విచారణ నిర్వహించకుండనే అనారోగ్య కారణంతో పక్కనే ఉన్న రాయిపై కూర్చొని తూలుతున్నట్లు కనిపించడం వల్ల కొందరు అతనిపై అనుమానం వ్యక్తంచేశారు.ఆ దృశ్యాలను మొబైల్ ఫోన్ లో రికార్డుచేసి మద్యం మత్తులో ఉన్నాడు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆవీడియో వైరల్ గా మారింది. కొందరు యాదగిరి పై విమర్శలు గుప్పిస్తే మరికొందరు పోలీసుల ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు ఈ నేపథ్యంలో ఎస్సై కస్తాల గోపికృష్ణ ను వివరణ కోరగా హెడ్ కానిస్టేబుల్ యాదగిరి గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని.శరీర బలహీనత కారణంగా రాయిపై కూర్చున్నారని. మద్యం మత్తులో ఉన్నాడన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని స్పష్టంచేశారు. ఆరోగ్యం బాగాలేక టాబ్లెట్లు వేసుకోవడంతో టాబ్లెట్ ఓవర్ డోస్ కావడం వలన అలా ప్రవర్తించాడని తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ సోషల్ మీడియాలో వచ్చే ప్రతి వార్తలను నిజమని నమ్మకండి అని శనివారం మీడియాకు ఆయన తెలిపారు.

## విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి

**నిడమానూరు,ఆగష్టు30(ప్రజాజ్యోతి )**

: విద్యుత్ షాక్ గురై పాడి ఆవు మృతి చెందిన సంఘటన నిడమనూరు మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది.వివరాలోకి వెళ్లగా నిడమనూరు మండలంలోని నారమ్మగూడెం గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్ కి విద్యుత్ సరఫరా కావడంతో వేముల సువర్ణ రెడ్డి అక్కడిక్కడే మృతి చెందింది . సుమారు పాడి ఆవు విలువ రూ. 1,10,000వేలు ఉంటుందని బాధితురాలు పేర్కొన్నారు . ఈసందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ గ్రామ శివారులోని ట్రాన్స్ఫార్మర్ రైతులు ఇబ్బందులు అవుతుందని ఏ సమయంలో ఏ ప్రమాదం సంభవిస్తుందని ప్రజలు చెప్పినా విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా ఇక్కడ ట్రాన్స్ఫార్మర్ కు కొంచెం ఏర్పాటు చేయడంతో శనివారం ఒక మూగ జీవి మృత్యువాత పడిందని



విద్యుత్ అధికారులకు గుర్తు చేశారు. ఇక్కడ ఇంటర్నల్ రోడ్డు పక్కన పశువులు, ప్రజలు తిరుగుతూ ఉంటాయి .కంచెలు ఏర్పాటు చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు

## చిల్లేపల్లిలో యురియా కోసం రైతులు పడిగాపులు

**– యురియా కొరత లేదని గతంలో ప్రకటనలు చేసిన వ్యవసాయ అధికారులు**

**రికమండేషన్లపై యురియా పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారులు**

**దళారులకు వ్యవసాయ అధికారులు సహకరిస్తున్నారని ఆరోపణ**

**నేరేడుచర్ల ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)**



సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో వ్యవసాయ అధికారులు రైతులకు యురియా పంపిణీ చేయకుండా మాయజాలం సృష్టిస్తున్నారు. మండలంలోని చిల్లేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులు యూరియా కోసం ఉదయం 6 గంటల నుంచి తిండి లేకుండా పడికాపులు కాస్తున్న యూరియా అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైతుల కష్టాలు వ్యవసాయ శాఖ అధికారులకు పట్టిలేదని, దళారులకు బ్లాక్ మార్కెట్ చేసే వ్యాపారులకు వ్యవసాయ శాఖ అధికారులు సహకరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. యురియా స్టాక్ ఉన్నప్పటికీ ఇవ్వకుండా తాళాలు వేసుకొని రికమండేషన్లపై కావాల్సినవారికి ఐదు కట్టలు పది కట్టలు యురియా మండల వ్యవసాయ అధికారి జావీద్ పంపిణీ చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. స్టాకు లేదని చెప్పుకుంటూ దొంగ చాటుగా యూరియా రికమండేషన్ లపై పంపిణీ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి రవి, మండల వ్యవసాయ అధికారి జావీద్ మండలంలో యూ రియా కొరత లేదని రైతులకు కావాల్సినంత యూరియా నిలువలు ఉన్నాయని పత్రిక ప్రకటనలు చేశారు. ఇప్పుడు ఈ అధికారులే యురియా స్టాక్ లేదని చెప్పటం విడ్డూరంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. కృత్రిమంగా యురియా కొరత సృష్టించి బ్లాక్ లో అమ్మటం రైతన్నల ను మోసం చేసినట్లే అని పలువురు విమర్శిస్తున్నారు. సన్న కారు చిన్న కారు రైతులకు అందవలసిన యూరియా వ్యవసాయ శాఖ, సంబంధిత అధికారులు రైతుల నోర్లు కొట్టి బ్లాకులో అమ్మటం, ఎరువుల వ్యాపారులను ప్రోత్సహించటం రైతుల కడుపు కొట్టడమేనని, అక్రమాలకు పాల్పడుతున్న వ్యవసాయ శాఖ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మండలంలో రైతులు యురియా కోసం రైతులు గోస పడుతున్న వ్యవసాయ శాఖ అధికారులకు సీమ కొట్టినట్టు లేదని రైతు సంఘం నాయకులు విమర్శిస్తున్నారు. యురియా కోసం రైతులు క్యూలో నిలబడి ఆహార పానీయాలు లేక సొమ్మసిల్లి పోతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

## ఓటర్ల లిస్ట్ జాబితాలను సరి చూసుకోవడం



**మునుగోడు, ఆగస్టు, 30,( ప్రజా జ్యోతి )**

రాష్ట్ర ఎన్నికల సంఘ ఆదేశాల మేరకు మునుగోడు మండల లోని అన్ని గ్రామాల మరియు పరిషత్ కార్యాలయంలో వార్డుల వారిగా గ్రామపంచాయతీలో ముసాయిదా ఓటర్ల జాబితాలు మరియు పోలింగ్ స్టేషన్ల జాబితాలను పరిశీలించడం జరిగింది ఓటర్లు వార్డులు వారిగా పేర్లు సరిగా పడకపోవడంతో ఓటర్ల జాబితాలు సరిచేయాలని వామపక్షాల పార్టీలు ప్రతినిధులు ఎంపీడీవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి వామపక్షాల పార్టీల ప్రతినిధులు మండల అధ్యక్షులు మరియు బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షులు మందుల సత్యం, మరియు నాయకులు కార్యకర్తలు భారత జనతా పార్టీ మండల అధ్యక్షులు పెంబలజానయ్య, సిపిఎం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాదమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి ) : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన నల్ల యాదమ్మ ఆకస్మికంగా మరణించగా శనివారం గ్రామంలో జరిగిన దశదిన కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని యాదమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి తదితర పార్టీల నాయకులు, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యానగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం పూజలలో పోటెత్తిన మహిళలు

**కోదాడ టౌన్,ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):**

కోదాడ నాలుగవ రోజు పట్టణంలోని విద్యానగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోమండపం వద్ద మహిళలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎర్నేని కుసుమ వెంకటరత్నం ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కపూజా కార్యక్రమాలు విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రజలు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నామని ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమంలో 4 వేల మంది పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. మా విద్యానగర్ కాలనీవాసులకు ఈ గణేష్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి ధనమ్మ, తోట జ్యోతి, దుర్గ, రజిని, జ్యోతి, హిందూ, నారపరెడ్డి, ఎం నరసింహారావు, ఎం నాగరాజు, కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి

### 10 జీపీఏ సాధించే విద్యార్థులకు 10వేల నగదు బహుమతి

### ఘనంగా మహర్షి డిగ్రీ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలు

/సూర్యాపేట:

జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, చైర్మన్ జిన్నె రమాదేవి మాట్లాడుతూ తాము ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు 2023లో మహర్షి డిగ్రీ కళాశాల తిరిగి ప్రారంభించామన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా రాణించాలని అన్నారు.సెమిస్టర్ పరీక్షలలో 10కి 10 జీపీఏను సాధించే విద్యార్థులకు రూ.10 వేలు నగదు బహుమతిని అందజేస్తామన్నారు.తమ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ కోర్సును ఈ ఏడాది నుండి ప్రారంభించినట్లు తెలిపారు. యూనివర్సిటీ పరిధిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించవద్దని అన్నారు.తాము విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హాథీరాం బాలాజీ మఠం కూల్చివేతకు కుట్ర జరుగుతుంది

### మాజీ కేంద్ర మంత్రి రవీందర్ నాయక్

హైదరాబాద్:

బంజారాల ఆరాధ్య దైవమైన హాథిరాం బాలాజీ మఠంను కూల్చివేసేందుకు కుట్ర జరుగుతుందని మాజీ కేంద్ర మంత్రి రవీందర్ నాయక్ అన్నారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బంజారా అర్చకుల సంఘం ఆధ్వర్యంలో హథీరాం బావాజీ మఠం కూల్చివేతపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది రాజకీయ నాయకులు దొంగ అర్చకులతో శ్రీ శ్రీనివాస్ నంద సరస్వతి స్వామితో వెనకుండి నడిపిస్తున్నారని ఆరోపించారు. తరతరాలుగా వస్తున్న బంజారా సంపద హతిరం మఠం దానికి కూల్చడం మహా పాపం అన్నారు. గుళ్ళు, గోపురాలు కొలగొట్టిన వాళ్ళు ఎవరు బ్రతికి బట్ట కట్టలేదని చెప్పారు. తిరుపతి కలెక్టర్ సానుకూలంగా స్పందించినప్పటికీ కొంతమంది రాజకీయ నాయకులు దొంగ పూజారులు దానికి కూలగొట్టి అందులో ఉన్న విలువైన సంపదను దోచేయాలని చూస్తున్నారని అన్నారు. అనంతరం బంజారా ప్రవచన కర్త ఎస్పీ నాయక్ మాట్లాడుతూ వేల సంవత్సరాల చరిత్ర గలిగిన బంజారా జాతి సింధు నాగరికత నుంచి ఇప్పటివరకు చూసుకుంటే సాక్షాత్ వెంకటేశ్వర్ స్వామితో పాచిగలాడిన ఆ భగవంతుడి పేరే బాలాజీ అని నామకరణం చేసిన హాతిరామ్ గొప్ప భక్తుడని అన్నారు. ఆయన మఠాన్ని కూల్చడం ఎంతవరకు సమంజసమని, ఒకవేళ దాని కూలగొట్టాలని మీరు చేసిన దేశంలో ఉన్న బంజారా వాళ్లంతా ఐక్యంగా అడ్డుకొని తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# పోలింగ్ కేంద్రాలపై రాజకీయ నాయకులతో సమావేశం



మునుగోడు,ఆగస్టు 30,(ప్రజా జ్యోతి):

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ఎంపీడీవో జి.యుగంధర్ మాట్లాడారు.ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఓటర్లు ఓటు వేసేందుకు ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల పైన అవగాహన పరిచారు.పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల, సిబ్బంది కోసం ఏర్పాటు చేయబోయే వసతులపైన ఆయన వివరించారు.ఓటర్ లిస్టులో తప్పులను సరి చేసుకొని డబల్ ఓట్లు లేకుండా అన్ని పార్టీల సహకారంతో ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా ఒకరికి ఒకరు సహకారంతో చనిపోయిన ఓటర్లను గుర్తించి వాటిలో ఏమైనా తప్పులు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని మండల నాయకులకు అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు మండల పార్టీ అధ్యక్షులు మందులసత్యం, మరియు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జానయ్య, సిపిఎం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

### రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం

### రిజర్వేషన్లపై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ జీవో జారీ చేయాలని నిర్ణయం

### కోదండరామ్, అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయాలని కేబినెట్ నిర్ణయం

హైదరాబాద

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై తెలంగాణ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీల్లో రిజర్వేషన్‌పై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ జీవో జారీ చేయాలని నిర్ణయించింది. దీని ఆధారంగా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రి వర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్‌లను ఎంపిక చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. గతంలో అమీర్ ఖాన్‌కు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఈసారి ఆయన స్థానంలో అజారుద్దీన్‌కు అవకాశం ఇచ్చింది. ఈ మేరకు కోదండరామ్, అజారుద్దీన్‌ల పేర్లను సిఫార్సు చేస్తూ గవర్నర్‌కు పంపించింది.

# భారత్ దాడికి పాకిస్థాన్ తోకముడిచిందిలా..

### ఆపరేషన్ వివరాలు వెల్లడించిన వాయుసేన అధికారి

### పాకిస్థాన్‌పై జరిపిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలు వెల్లడి

### పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా వైమానిక దాడులు

### 50 కంటే తక్కువ ఆయుధాలతోనే లక్ష్యం పూర్తి చేశామన్న వాయుసేన

### కేవలం నాలుగు రోజుల దాడులకే కాల్పుల విరమణకు దిగివచ్చిన పాక్

### ఒప్పందం తర్వాత కూడా డ్రోన్లతో పాక్ కవ్వింపు చర్యలు

### రావల్పిండి, సర్గోధా వైమానిక స్థావరాలపై బ్రహ్మోస్

### క్షిపణులతో దాడి

హైదరాబాద్,

పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించిన కీలక విషయాలను ఎయిర్ స్టాఫ్ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ వెల్లడించారు. కేవలం 50 కంటే తక్కువ ఆయుధాలను ఉపయోగించి పాకిస్థాన్‌ను కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించేలా చేశామని ఆయన తెలిపారు. మూడు నెలల క్రితం జరిగిన ఈ ఆపరేషన్ వివరాలను ఆయన ఎన్డీటీవీ డిఫెన్స్ సమ్మిట్‌లో పంచుకున్నారు. యుద్ధాన్ని ప్రారంభించడం సులభమే కానీ, దానిని ముగించడం చాలా కష్టమని తివారీ వ్యాఖ్యానించారు. భారత వాయుసేన ముందు ఎన్నో లక్ష్యాలు ఉన్నప్పటికీ, చివరికి అత్యంత కీలకమైన తొమ్మిదింటిని ఎంచుకుని దాడులు నిర్వహించినట్లు తెలిపారు. "కేవలం 50 లోపు ఆయుధాలతో సంఘర్షణను ముగించగలగడం మాకు అతిపెద్ద విజయం" అని ఆయన అన్నారు. భారత సైన్యానికి చెందిన ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (ఐఏసీసీఎస్) వల్లే ఒకేసారి దాడి, రక్షణ చర్యలు సమర్థంగా చేపట్టగలిగామని వివరించారు.ఈ ఆపరేషన్ కోసం భారత ప్రభుత్వం తమకు మూడు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని తివారీ గుర్తుచేశారు. శిక్షాత్మక చర్య కఠినంగా, స్పష్టంగా కనిపించాలని, భవిష్యత్తులో దాడులకు పాల్పడకుండా పాకిస్థాన్‌కు బలమైన సందేశం పంపాలని, ఆపరేషన్ నిర్వహణలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపిందన్నారు. నియంత్రణ రేఖ వెంబడి నాలుగు రోజుల పాటు క్షిపణి దాడులు, డ్రోన్ల చొరబాట్లు, ఫిరంగి దాడులతో భారత్ విరుచుకుపడింది.

# టీడీపీ నుంచి గోపీనాథ్ రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు.. నాకు ఆత్మీయుడు:

హైదరాబాద్,

దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తెలంగాణ శాసనసభ నివాళి అర్పించింది. జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు గోపీనాథ్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నేతలు గోపీనాథ్ తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "రాజకీయంగా మా పార్టీలు వేరైనా, గోపీనాథ్ నాకు మంచి మిత్రుడు. ఆయన చూడటానికి చాలా క్లాస్‌గా కనిపించినా, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయనో అసలైన మాస్ లీడర్" అని సీఎం కొనియాడారు. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఆయన మరణం కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గోపీనాథ్ రాజకీయ, సినీ ప్రస్థానాన్ని రేవంత్ రెడ్డి సభకు వివరించారు. విద్యార్థి దశ నుంచే చురుగ్గా ఉన్న ఆయన, 1983లో తెలుగుదేశం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా, హుడా డైరెక్టర్‌గా, జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా పలు పదవులు చేపట్టారని గుర్తుచేశారు.